మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 10 - ఏప్రిల్ - 2026 : పేజీలు 8

# మున్సిపాలిటీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం



జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి ఏప్రిల్ 9 మనం న్యూస్ :**
కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు జిల్లాలోని మున్సిపాలిటీలలో పారిశుధ్యం మెరుగుపరచడం మరియు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం మున్సిపల్ కమి షనర్లు అధికారులు మరియు ఇంజనీరింగ్ సిబ్బందితో నిర్వ హించిన సమీక్షా సమా వేశం లో ఆయన మాట్లాడారు. వ్యర్థాల నిర్వహణను సమర్థ వంతంగా చేపట్టి, "చెత్త నుండి సంపద" సృష్టించే దిశగా అడుగులు వేయాలి.పట్టణాల్లో పారిశుధ్యంపై రాజీ పడ కూడదని, క్షేత్రస్థాయి శానిటరీ వర్కర్ల నుండి ఉన్నతాధికారుల వరకు అందరూ సమన్వ యంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టర్ 100 రోజుల ప్రణా ళికలో భాగంగా జిల్లాలోని

మిగతా 2లో



# కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో వైద్య, విద్యా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలు కేంద్రరాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి అమృత్, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎం ధన్ ధాన్య కృషి యోజన తదితర పథకాల అమలు పురోగతిని సమీక్షించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 20 సూత్రాల కార్యక్రమాలు (వికసిత్ భారత్ స్వర్ణ ఆంధ్రప్రదేశ్) విజయవంతంగా అమలు కావడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

**అనంతపురం ఏప్రిల్ 9 మనం న్యూస్ :**
అనంతపురం జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలు తప్పకుండాసమర్థవంతంగా అమలు కావాలని, వాటి అమలుకు జిల్లా అధికారులపై బాధ్యత ఉందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పథకాల అమలులోఎలాంటినిర్లక్ష్యం చోటుచేసుకున్నా ఉపేక్షించబోమన్నారు. విద్యాశాఖ మరియు సర్వ శిక్ష అభియాన్ అధికారులు సమర్థవంతంగా పనిచేసి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా కృషి చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. అలాగే సర్వ శిక్ష అభియాన్‌కు సంబంధించిన అన్ని వివరాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీ తెలిపారు. వ్యవసాయ రంగంలో జిల్లాను ముందువరుసలో నిలపడానికి కృషిచేయాలని, వ్యవసాయ ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు. అలాగే గుంతకల్లు, తాడిపత్రి ప్రాంతాల్లో ప్రజలకు సౌకర్యంగా ఉండేలా డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు చేపట్టిన పనులను

మిగతా 2లో



# అంగరంగా వైభవంగా భక్తి శ్రద్ధతో శ్రీ ద్యామలాంభదేవి రథోత్సవం



## జన సంద్రమైన హిరేగుంటునూరు క్షేత్రం

**అమరాపురం,ఏప్రిల్ 09, మనంన్యూస్:**
కర్నాటక లోని చిత్రదుర్గ జిల్లా,తాలూకా హిరే గుంటునూరు గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగర సోమే నల్ళిజానకల్లు గోత్రంనకు చెందిన ఇంటి దేవత శ్రీ ద్యామలాంభదేవి రథోత్సవంను గురు వారం సాయంత్రం అంగ రంగా వైభ వంగా భక్తి శ్రద్ధతో ఘనంగా నిర్వపి ంచారు.ఉదయం అమ్మవారికి వివిధ భిషేకములు,కుంకుమర్చనలు జరిపి వెండి,బంగారు ఆభరణాలు వివిధ రకాల పూలలతో ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతినిచ్చి,





భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.సాయయంత్రం అమ్మ వారి ఉత్సవ మూర్తికి ప్రత్యేక అలంకరణ చేసి,గర్భగుడినుంచి మేళాతాళాలతో తీసుకొచ్చి అతి సుందరంగా రంగు రంగుల పూలలతో,గజమాలలతో సిద్ధం

మిగతా 2లో

# శిక్షణతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు

✦ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ✦ జేఎన్టీయూ విసి సుదర్శనరావుతో ప్రత్యేక చర్చ





**అనంతపురం ఏప్రిల్ 9 మనం న్యూస్ :**
అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గురువారం అనంతపురం జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీని సందర్శించారు. వైస్ చాన్సలర్ సుదర్శన్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు స్కిల్స్, నైపుణ్యాల లోపం కారణంగా ఐటీ మరియు సాంకేతిక రంగాల్లో ఉన్నత అవకాశాలను కోల్పోకుండా ఉండేందుకు అవసరమైన శిక్షణ అందించాలనే అంశంపై ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వీసీ సుదర్శన్రావుతో చర్చించారు. ఈ సందర్భంగా బెంగళూరులోని ప్రముఖ ఐటీ నిపుణుల బృందాన్ని వైస్ చాన్సలర్ మరియు యూనివర్సిటీ ప్రొఫెసర్లకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరిచయం చేశారు. విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఐటీ నిపుణుల ద్వారా శిక్షణ అందిస్తే, మంచి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభించి విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని ఈ సందర్భంగా ఎంపీ పేర్కొన్నారు. దీనివల్ల యూనివర్సిటీకి కూడా మంచి పేరు తీసుకురావచ్చని ఎంపీ సూచించారు. ఈ విషయంపై స్పందించిన వైస్ చాన్సలర్ సుదర్శన్ రావు త్వరలో కమిటీని ఏర్పాటు చేసి అన్ని అభిప్రాయాలను పరిగణలోకి

మిగతా 2లో

## శిక్షణతో మెరుగైన ఉద్యోగ అవకాశాలు

తీసుకుని ఇంజనీరింగ్ విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేటి కాలంలో పరిశ్రమలకు అనుగుణంగా ఏఐవంటిఆధునికటెక్నాలజీలను నేర్చుకుంటే విద్యార్థులకు ఉన్నత అవకాశాలు లభిస్తాయని,భవిష్యత్తు బంగారుభవిష్యత్తుగామారుతుందని పేర్కొంటూ యూనివర్సిటీ అనుబంధ సంస్థలు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని కోరాను.



## మున్సిపాలిటీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం

6 మున్సిపాలిటీల్లో నిర్దేశించిన 6 రకాల ప్రాధాన్యత పనులను వేగంగా పూర్తి చేయాలి అని అధేసించారు .మున్సిపల్ ఆస్తులను సంరక్షిస్తూనే, ఆదాయాన్ని పెంచే మార్గాలపై అధికారులు దృష్టి సారించాలి. పిపిపి పద్ధతిలో చేపట్టే పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా (సకాలంలో) పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు ఏఈలుపాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పనుల్లో అశ్రద్ధ వహిస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని ఎం పి హెచ్చరించారు. అధికారులు ప్రభుత్వ నిబంధనలు, ప్రోటోకాల్‌ను తప్పకుండా పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంకా దినకర్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## అంగరంగా వైభవంగా భక్తి శ్రద్దతో శ్రీ ద్యామలాంభదేవి రథోత్సవం

చేసిన రథోత్సవంలో అమ్మవారి ఉత్సవ మూర్తిని కూర్చుండబెట్టి మహా మంగళహారతినిచ్చి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధతోరథంను లాగి భక్తులు తమ మొక్కుబడిని తీర్చుకున్నారు.దేవస్థానం అర్చకులు మంజునాథ,మనోజ్ స్వామిలు అమ్మవారిసేవలో పాల్గొనిభక్త జనులకుఅమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం అభివృద్ధి కమిటి సేవాట్రస్ట్ నిర్వకులు అన్ని ఏర్పాట్లను చేపట్టారు. అమావారి జాతర మహోత్సవం సందర్భంగా రథోత్సవంనకు భారీ ఎత్తున భక్త జనం హాజరయ్యారు.దేవస్థానంట్రస్ట్ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు.ఈ ప్రాంత వాసులే కాకుండా కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి వేలాదిమంది భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఆడజన్మే నేరమా? నాగరిక సమాజంలో నరరూప రాక్షసుల

**■ కన్నవారే కాలయములైతేడ ఆడబిడ్డ ఆక్రందన వినేది ఎవరు? ■ గర్భంలో గండం...గడప దాటితే భయం...ఇదేనా ఆధునిక మానవుడి వికృత రూపం?**



**గార్లదిన్నె ఏప్రిల్ 9 మనంన్యూస్ :** సృష్టికి మూలం స్త్రీ. ఒక బిడ్డకు జన్మనిచ్చి ఈ లోకాన్ని ముందుకు నడిపించే మహాశక్తి ఆమెది. గాలిని 'ప్రాణవాయువు' అని, నేలను 'భూమాత' అని దేశాన్ని భారతమాత అని ఎంతో గౌరవంగా పిలుచుకునే మనం.. అదే గడ్డపై ఒక ఆడబిడ్డ పుట్టాలంటే గర్భం నుంచే భయపడాల్సిన పరిస్థితి రావడం మనందరికీ సిగ్గుచేటు. నిజానికి ఆడపిల్ల పుట్టడం ఒక పండుగ కావాలి, కానీ నేటికీ అది ఒక భారంగా, అపశకునంగానే మిగిలిపోతోంది. విజ్ఞానంలో ఎంతో ముందుకు వెళ్తున్నాం అనుకుంటున్నాం కానీ ఆడ పిల్లలపై చూపిస్తున్న ఈ రాక్షసత్వం మనం సాధించిన ప్రగతికే ఒక మాయని మచ్చ. మనుషులుగా మనం మారుతున్నామా లేక మృగాల్లా మారుతున్నామా? అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది..

కన్నతండ్రే కసాయిగా మారితే?మమకారానికి మారుపేరుగా నిలవాల్సిన తండ్రి ప్రేమే మృత్యుపాశమైతే ఆ బిడ్డలకు దిక్కెవరు? ఇటీవల కరీంనగర్ జిల్లాలో కన్నతండ్రే తన కవల ఆడబిడ్డలను బావిలోకి నెట్టి చంపిన అమానుష ఘటన వింటుంటే.. అసలు మనం మనుషుల మధ్యే బతుకుతున్నామా లేక రాక్షసుల మధ్యనా? అనే భయం వేస్తోంది. లోకం తెలియని ఆ పసికందులకు తండ్రి చేతులే కొండంత అండ అని నమ్ముతాం, కానీ అవే చేతులు వారిని ప్రాణాల్లేని శవాలుగా మార్చడం సామాజిక పతనానికి పరాకాష్ట. నిత్యం ఏదో ఒక మూల ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి.గర్భంలో భద్రత లేదు, భూమ్మీద రక్షణ లేదు. నాగరికత ముసుగులో మనం సాధించిన అసలైన ప్రగతి ఇదేనా?

అంకెల వెనుక అంతులేని ఆక్రందన ఆడపిల్లల పట్ల వివక్ష కేవలం మాటలకే పరిమితం కాలేదు. గణాంకాలు మన సమాజాన్ని వెక్కిరిస్తున్నాయి:

లింగ నిష్పత్తి : జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం, కొన్ని రాష్ట్రాల్లో ప్రతి 1000 మంది బాలురకు బాలికల సంఖ్య 900 కంటే తక్కువకు పడిపోవడం భవిష్యత్తు సామాజిక సంక్షోభానికి హెచ్చరిక

భ్రూణ హత్యలు : 'లాన్సెట్' నివేదిక ప్రకారం గత మూడు దశాబ్దాలలో భారతదేశంలో సుమారు 1.2 కోట్ల మంది ఆడపిల్లలు వెలుగు చూడకముందే గర్భంలోనే చిదిమేయబడ్డారు.

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు వెల్లడిస్తున్న చేదు నిజం ఏమిటంటే.. మహిళలపై జరుగుతున్న దాడుల్లో అత్యధిక శాతం వారు ప్రాణప్రదంగా నమ్మిన కుటుంబ సభ్యులు లేదా రక్తసంబంధీకుల ద్వారానే జరుగుతున్నాయి. ఏ నీడైతేరక్షణఇవ్వాలో,అవే నీడలు మృత్యుపాశాలుగా మారుతుండటం సభ్య సమాజానికి గొడ్డలిపెట్టు.

మరోవైపు, ఆడపిల్ల పుట్టడమే ఒక శాపంగా భావించే కసాయి తల్లిదండ్రులు పెరిగిపోతున్నారు. కనిపెంచాల్సిన చేతులే ఆ పసికందులను చెత్తకుప్పల్లో పారేయడమో లేదా అంగడి వస్తువుల్లా అమ్మకానికి పెట్టడమో చేస్తున్నాయి. ఆడపిల్లను ఒక ప్రాణంగా కాక, కేవలం ఒక వస్తువుగా చూసే ఈ క్రూరత్వం మానవత్వానికే మచ్చ. రక్షణ కల్పించాల్సిన ఇంటి నుండే ప్రమాదం పొంచి ఉండటం, నైతిక విలువల పతనానికి పరాకాష్ఠ.

రాక్షసత్వానికి మూలాలు ఎక్కడ..సమాజం ఎంత ఆధునికతను సంతరించుకున్నా, మనసుల్లోని చీకటి కోణాలు మాత్రం మారడం లేదు.

వంశోద్ధారకుడనే భ్రమ : "మగబిడ్డ ఉంటేనే ముక్తి" అనే అశాస్త్రీయ మూఢత్వం చదువుకున్న వారిలో కూడా ఉండటం విచారకరం. వంశాన్ని నిలబెట్టేది ప్రాణంకానీలింగం కాదని గుర్తించలేక పోతున్నాం.

కట్న దాహం - ఆర్థిక భయం: ఆడపిల్ల చదువు, పెళ్లిని ఒక బాధ్యతగా కాకుండా 'నష్టదాయకమైన భారం'గా చూడటం పెను శాపంగా మారింది. పేదరికం సాకుతో కొందరు, కట్నకానుకల భయంతో మరికొందరు పసిప్రాణాలను బలితీసుకుంటున్నారు.





సాంకేతికత దుర్వినియోగం ప్రాణాలను నిలబెట్టాల్సిన వైద్య శాస్త్రం, లింగ నిర్ధారణ పరీక్షల రూపంలో పసికందుల పాలిట యముడిగా మారుతోంది. చట్టం కఠినం.. కానీ మనసులే సంకుచితం ప్రభుత్వం లింగ నిర్ధారణ నిరోధక చట్టం ద్వారా లింగ నిర్ధారణను కఠినంగా నిషేధించింది. నిర్భయ, దిశ వంటి ఎన్నో చట్టాలు వచ్చాయి. కానీ, చట్టం నేరస్తుడిని శిక్షించగలదు కానీ, మనిషిలోని కుళ్ళిన ఆలోచనా విధానాన్ని మార్చలేదు. ఒక తండ్రి తన బిడ్డలను బావిలోకి తోసే స్థాయికి వెళ్లాడంటే.. అది కేవలం వ్యవస్థల వైఫల్యమే కాదు, మన కుటుంబ వ్యవస్థల్లో నైతిక విలువలు ఎంతలా దిగజారాయో స్పష్టం చేస్తోంది.

మార్పు మన నుంచే మొదలవ్వాలి

ఆచరణే ముఖ్యం: స్త్రీ, పురుష సమానత్వాన్ని వేదికల మీద కాకుండా, మన సొంత ఇళ్లలో ఆచరించి చూపాలి. ఆడపిల్లలకు ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసి, వారి కలలకు రెక్కలు తొడగాలి. సామాజిక నిలదీత ఆడపిల్లల పట్ల వివక్ష చూపే వారిని సమాజం నిలదీయాలి. మౌనం కూడా ఒక నేరమే అని గుర్తించాలి. చదువే అసలైన ఆస్తి: ఆడపిల్లలకు ఇచ్చే అతిపెద్ద ఆస్తి కట్నం కాదు, అది వారికి ఇచ్చే 'నాణ్యమైన విద్య' మాత్రమేనని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.ఆడబిడ్డ లేని చోట అభివృద్ధి ఆగిపోతుంది. కరీంనగర్ ఘటన ఈ సమాజానికి ఒక హెచ్చరిక లాంటిది, ఆడ బిడ్డల ప్రాణాలను కాపాడటంఅంటే..మరణిస్తున్న మన మానవత్వాన్ని మనంబతికించుకోవడమే. ఏ దేశంలోనైతే ఆడబిడ్డ భయంలేకుండాఎదుగుతుందో,ఆదేశమే అసలైన అభివృద్ధిచెందిన దేశంగా పరిగణించబడు తుంది. రేపటి లోకం ఆడపిల్లల ఆక్రందనలతో కాకుండా, వారి విజయ నాదాలతో మారుమోగాలి.

**జి. అజయ్ కుమార్**

## సామాజిక సేవలో కార్పొరేట్ సంస్థలు పాలుపంచుకోవడం అభినందనీయం

### మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యు.హనుమంత రెడ్డి




**డి. హీరేహాళ్ ఏప్రిల్ 9 మనం న్యూస్ :** మండల పరిధిలోని గొడిసలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్‌హైస్కూల్ నందు విద్యార్థులకు 'రెసోనియా' విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి కిట్లను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ యు. హనుమంత రెడ్డి హాజరై ఆయన చేతుల మీదుగా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక సేవలో కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు.రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో కొత్తగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్న రెసోనియా సంస్థ ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ని కలిసిన సందర్భంగా నియోజకవర్గంలోని పలు పాఠశాలలకు క్రీడా సామాగ్రి, ఆర్ఓ ప్లాంట్లు, కంప్యూటర్ ల్యాబ్లు అందించాలని కోరగా అందుకు స్పందించిన ఆ సంస్థ ప్రతినిధులురాయదుర్గం,డి.హిరేహాల్, కనేకల్ మండలాల పరిధిలో నాలుగు ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామాగ్రి అందజేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ సందర్భంగా గొడిసలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేయడం అభినందనీయమని హనుమంత రెడ్డి అన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు టీవీలు, సెల్‌ఫోన్లకు పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడా సామాగ్రి కిట్లు కేవలం వస్తువులు మాత్రమే కాకుండా విద్యార్థులపై దాతలకు ఉన్న నమ్మకానికిచిహ్నమని అన్నారు.ఇంకా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనం చేయడానికి షెడ్ నిర్మాణం చేయాలని, అలాగే ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సంస్థను కోరినట్లు తెలిపారు. సమాజం పట్ల బాధ్యతతో దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఎన్‌టిపిసి, జిందాల్ వంటి పెద్ద సంస్థలు కూడా ఈ ప్రాంతంలో సామాజిక బాధ్యత కింద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని కోరామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెసోనియా కంపెనీ మేనేజర్ హరేంద్ర పాండే, మనోహర్, నాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు పి. రాధ,రామాంజనేయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగునీటి పరిష్కారానికి కృషి చేయండి

■ జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం ■ ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నెరవేరుద్దాం ■ ఎంపీపీ పెద్దన్న, జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య



**బెలుగుప్ప ఏప్రిల్ 9 మనం న్యూస్ :** తాగునీటి పరిష్కారానికి ప్రతి ఒక అధికారి కృషి చేయాలని, జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యం అంటూ, ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నెరవేరుద్దామంటూ బెలుగుప్ప మండల ఎంపీపీ పెద్దన్న, జిల్లా టిడిపి నాయకులు పెద్ద తిప్పయ్యలు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో సాధారణ మండల సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపి పెద్దన్న, జిల్లా నాయకులు పెద్దతిప్పయ్య , అదేవిధంగా మండలాభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ అనిల్ కుమార్లుహాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉరవకొండనియోజకవర్గనికి48 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. మండలంలో ప్రతి గ్రామానికి జల జీవన మిషను కింద ప్రతి ఇంటికి తాగునీటి కులాయను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు. ఏ గ్రామంలోనైనా తాగునీటి ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని వెంటనే యుద్ధ ప్రాతిపదికన తాగునీటిని అందిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా హౌసింగ్ ఏఈ హరి నాయక్ మాట్లాడుతూ త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేయడానికి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ గంగాధర శెట్టి, వైద్యాధికారి రవి,ఏపీవో మురళి, ఐసిడిఎస్ అధికారి శ్రీదేవి, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ లు అవినాష్, నాగేంద్రప్ప, ఈశ్వరమ్మ, మండలంలోని వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీవాణి

**రాప్తాడు, ఏప్రిల్ 9 మనం న్యూస్:** గ్రామాలలోని మహిళలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీ వాణి పిలుపు నిచ్చారు. గురువారం ప్రసన్నాయపల్లి పంచాయతీలో అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. శ్రీవాణి మాట్లాడుతూ పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం ద్వారా గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. పోషకాహారంలో పిల్లలకు శక్తినిచ్చే ఆహార పదార్థాల వంట ప్రదర్శన నిర్వహించి తల్లులకు అవగాహన కల్పించారు. ప్రసన్నాయపల్లి గ్రామానికి చెందిన లత, నటరాజ్ దంపతుల కుమారుడు ప్రణీత్ జన్మదిన వేడుకలు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్



పంపిణీ చేశారు. అలాగే అంగన్వాడి కేంద్రంలోని 20 చిన్నారులకు కూల్ వాటర్ బాటిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలోకార్యకర్తలుఎల్లమ్మ, మాధవి, సూర్య కళ, సరోజ, హెల్పర్స్ విజయలక్ష్మి, సులోచన, మల్లీశ్వరి, శ్రీలత, మహిళలు పాల్గొన్నారు.

# సర్పంచ్ మణి శివశంకర్ రెడ్డికి ఘన సన్మానం



**గోరంట్ల ఏప్రిల్ 9 మనంన్యూస్ :** గోరంట్ల మండలం కోటకమ్మవారిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్గా ఐదు సంవత్సరాల పాటు విజయవంతంగా సేవలందించిన మణి శివశంకర్ రెడ్డి మరియు వార్డు సభ్యులను గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఆమె పదవీకాలం పూర్తయిన సందర్భంగా కోటకమ్మవారిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు కలిసి పూలమాలలు, శాలువాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ, మణి శివశంకర్ రెడ్డి తన పదవీకాలంలో గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో పనులు చేపట్టారని కొనియాడారు. గ్రామంలో తాగునీటి సదుపాయాలు, రహదారుల అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలు, పేద ప్రజలకు సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాల్లో ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు. ప్రజలసమస్యలను వినడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మణి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ తనను నమ్మి సర్పంచ్గా ఎన్నుకున్న కోటకమ్మవారిపల్లి పంచాయతీ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారం మరియు పెద్దల ఆశీస్సులతోనే తాను ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించగలిగానని, గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ పదవీకాలం పూర్తయినా సేవాభావం మాత్రం కొనసాగుతుందని ఆమె అన్నారు. పదవి లేకపోయినా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. తన భర్త సహకారంతో గ్రామ అభివృద్ధికి ముందుకు వచ్చి ప్రజలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ మణి శివశంకర్ రెడ్డి ని అభినందించారు.



## డాన్స్ స్పోర్ట్ ఛాంపియన్షిప్లో గోల్డ్, సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు నిధి,నిషి

ఓడి చెరువు శ్రీ జ్ఞానసాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు నిధి.. నిషిని అభినందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**ఓడి చెరువు, ఏప్రిల్ 09,మనంన్యూస్ :** 16వ జాతీయ డాన్స్ స్పోర్ట్ ఛాంపియన్షిప్ నృత్య పోటీలు మార్చి 27,28,29లలో రాజస్థాన్ లోని ఝుంజును జిల్లా కేంద్రం యోగి స్టేడియంలో లో జరిగాయి. ఈ పోటీలు బ్రేకింగ్, లాటిన్, సాల్సా, బాలీవుడ్, ఫ్రీస్టయిల్ విభాగాలలో జరిగాయి. ఈ పోటీలలో ఏపీ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన రాష్ట్రం నుండి ఓడిచెరువు లోని శ్రీ జ్ఞానసాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్కూల్ నుండి నిధి మరియు నిషి సాల్సా కేటగిరీజువైనల్ విభాగంలో పాల్గొని జాతీయస్థాయిలోనిధిగోల్డ్మెడల్,నిషిసిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా నిధి, నిషి కు మరియు మాస్టర్ డా. మనోహర్ మరియు ఏపీ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ సెక్రెటరీ సురేంద్ర రెడ్డి, అనంతపురండాన్స్స్పోర్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీకృష్ణ కు శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ క్రిష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు.



## సిఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

- ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి



**మడకశిర,ఏప్రిల్ 09,మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడును ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ దోణి శ్రీనివాస్ మూర్తి మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా అయనఅమరావతినుండి విలేకరులతో ఫోన్లో మాట్లాడారు. సిఎంను కలసిన వారిలో ఏపీబాలల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర చైర్మన్ ఏవిఎస్ఎస్ఎన్ రాజు,తదితర సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి పచ్చని ప్లాంటేషన్ మొక్కను అందించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబుతో చైర్మన్,సభ్యులు మాట్లాడుతూ బాలల సంక్షేమం,పరి రక్షణ,వారి అభివృద్ధి,సంక్షేమం,తదితర అంశాలపై మార్గ దర్శకాన్ని కోరడం జరిగిందన్నారు. ఇందుకు సిఎం సానుకూలంగా స్పందించారాని డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తెలిపారు.



## ప్రభుత్వ అధికార లాంచనాలతో స్వాతంత్ర్య సమరయోధులు మెళవాయి గోవిందరెడ్డి అంత్యక్రియలు

- హాజరైన మడకశిర ఇంచార్జీ ఆర్డిఓ ఆనంద్ కుమార్



**మడకశిర,ఏప్రిల్ 09,మనంన్యూస్:** స్వాతంత్ర్య సమరయోధులు,సీనియర్ ప్రముఖన్యాయవాది మెళవాయిగోవిందారెడ్డిఅంత్యక్రియాలను తన స్వగ్రామమైన మడకశిర మండలం మెళవాయి గ్రామంలో గురువారం మడకశిర ఇంచార్జీ ఆర్డిఓ ఆనంద్ కుమార్,స్థానిక అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికార లంచనా లతో అంత్యక్రియలను పూర్తిచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి,ఎంఆర్ఐ సోమశేఖర్,విఆర్ఓ అనిత, రెవెన్యూ,పోలీస్ శాఖలతోపాటు తదితర ప్రభుత్వశాఖలఅధికారులు,సిబ్బంది,కుటుంబసభ్యులు,అన్నిరాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,గ్రామస్తులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి చెక్కును అందించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**కళ్యాణదుర్గం టౌన్ ఏప్రిల్ 9 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి బైక్ ప్రమాదంలో కిందపడి మృతి చెందింది..తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో 5 లక్షల రూపాయలు చెక్కును నేడు లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు స్థానిక టీడీపీ నాయకుల సమక్షంలో ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు



# షిర్డి సాయి బాబాకు ప్రత్యేక పూజలు

– అన్న ప్రసాదంలో భారీ భక్త జనం



**మడకశిర,ఏప్రిల్ 09,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని రెండవ షిర్డిగా దిన దినా అభివృద్ధి చెందుతున్న షిర్డి సాయి బాబా దేవాలయంలోని బాబా కు గురు వారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ నిర్వా హకులు తెలిపారు. ఉదయం బాబాకు వివిధ అభిషేకములు,పంచామృతభిషేకం జరిపి ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు. అనంతరం బాబాసన్నిదానంలో దేవస్థానం ట్రస్ట్,దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నప్రసాదంనకు భారీగా భక్త జనంహాజరుకావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక ఉమ్మడి అనంతపురము జిల్లా ,కర్ణా టకలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉప్పరపల్లిలో 'స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర'



**అనంతపురం ఏప్రిల్ 9 మనంన్యూస్** : అనంతపురం రూరల్ మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ఆర్ బి కే సెంటర్ నుంచి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వరకు జెసిబి ద్వారా మురుగు కాలువపైన ఉన్నపిచ్చి మొక్కలు, డ్రైనేజీ కాలువలను క్లీన్ ,రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పంచాయతీ అభివృద్ధిఅధికారి వర్ల శంకర్, ఎంపీటీసీ సభ్యులు ,గ్రామపంచాయతీసిబ్బంది గ్రామనాయకులుశ్రీనివాస్‌రెడ్డి,గోవింద్, శ్రీరా ములు, ముత్యాలు, నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ శివ, కొండన్న పాల్గొన్నారు.

# పరిటాల సునీతను కలిసిన పుల్లెల గోపిచంద్

తిరుపతిలో మర్యాదపూర్వక భేటి



**రాప్తాడు, ఏప్రిల్ 9, మనంన్యూస్:** భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపిచంద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే సునీతకు గోపిచంద్ కనిపించారు. దీంతో ఆయన వెంటనే ఎమ్మెల్యే సునీత వద్దకు వచ్చి ఆప్యాయంగా పలుకరించారు. గతంలో కలిసిన పలు సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సునీతతో తిరుపతిలో పని చేసే అనంతపురం జిల్లాకు చెందిన పలువురు పోలీస్ అధికారులు కలిశారు. సీఐ, ఎస్ఐలు కలవగా వారిని ఆప్యాయంగా పలుకరించారు.

# జనగణన మహా యజ్ఞంను జయప్రదం చేయండి

▪ ప్రజలందరి సహకారంతో జనగణన సర్వేను పగడ్బందిగా నిర్వహించాలి ▪ తహసీల్దార్ లక్ష్మీ నరసింహం



**అమరాపురం, ఏప్రిల్ 09 మనంన్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జనగణన తొలి దశ ప్రారంభమైన నేపథ్యంలో, ఈ మహత్తర ప్రక్రియను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని స్థానిక తహసీల్దార్ లక్ష్మీ నరసింహం తెలిపారు. మండలకేంద్రమైన అమరాపురం హేమ మండల మండల మహిళ సమైక్య (వెలుగు)భవనంలోని సమావేశ భవనం నందు గురువారం జన గణన (సెన్సెస్) నిర్వహణ పట్ల మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బందితో నిర్వహించ ప్రత్యేక సమావేశంలో జనగణన సర్వే నిర్వహణపై ఆయన ముఖ్య సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి అనంత పురం జిల్లాలో 2027 జనగణన తొలి దశలో భాగంగా ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఈనెల 9 నుండి 25 వ తేదీ వరకూ మండల కేంద్రాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో నిష్ణాతులైన ట్రైనర్ల ద్వారా ఎంపిక చేసిన అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు అయన తెలిపారు. ఇక ఫీల్డ్ ట్రైనర్ల ఆధ్వర్యంలో గ్రామ,పట్టణ స్థాయిలోఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. దేశ చరిత్రలో 1872లో ప్రారంభమైన జనగణనలో ఇది 16వ జనగణన కాగా, తొలిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో వివరాల సేకరణ చేపట్టడశీ జరుగు తుందన్నారు తున్నామన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత వివరాల గోప్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సేకరించిన సమాచారం పూర్తిగా రహస్యంగా ఉంచ బడుతుందన్నారు. ఈ వివరాలు సమాచార హక్కు చట్టం ( ఆర్ టి ఐ)పరిధిలోకూడాఇవ్వబడవన్నారు. న్యాయస్థానాల్లో సాక్ష్యాలుగా ఉపయోగించ బడవని అయన తెలి పారు. జన గణన మొదటి దశలో మొత్తం 33 ప్రశ్నలద్వారాగృహాలస్థితిగతులు, కుటుంబ సభ్యుల వివరాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు నమోదు చేయబడతాయన్నారు. ఎన్యుమరేటర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు వారికి పూర్తి సహకారం అందించాలని ఆయన మండల ప్రజలను కోరారు. ఈనెల 16 నుంచి 30వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ జరుగుతుందన్నారు. అలాగే మే 1 నుంచి 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్ ద్వారా గృహ గణన కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక వెబ్‌సైట్ అందుబాటులో ఉంటుందని అయన తెలిపారు. తొలి దశలో కుల వివరాలు సేకరించ బడవన్నారు. రెండో దశలో మాత్రమే జనాభా, కులం, మతం వివరాలు సేకరణ జరుగుతుందని ఆయన వెల్లడించారు. జనగణన ద్వారా సేకరించే సమాచారం గ్రామ, పట్టణ,రాష్ట్ర,జాతీయస్థాయిలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, సంక్షేమ పథకాల అమలుకు ఎంతో కీలకమ న్నారు. ఈ నేపథ్యంలో జనగణన ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయడానికి అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని తహసీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్,జిల్లాస్థాయిలు శిక్షణ పొందిన ట్రైనర్,మండలంలోని అన్ని శాఖ లకు సంబం దించిన ప్రభుత్వ అధికారులు,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి పల్లె రఘునాధ రెడ్డి నివాసానికి ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

అపూర్వ స్వాగతం పలికిన పల్లె కుటుంబికులు



**అనంతపురం. ఏప్రిల్ 09 మనంన్యూస్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్ గురువారం అనంతపురం నగరశివార్లలోని ఆలమూరు రోడ్డులోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేశారు. ఆయనకు పల్లె కుటుంబీకులు ఘన స్వాగతం పలికారు. మాజీ మంత్రి నివాసానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లంకా దినకర్ కు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పి.వి.కె.కె. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి అపూర్వ స్వాగతం పలికారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను సమీక్షించేందుకు తాను అనంతపురం జిల్లాకు విచ్చేసినట్లు తెలిపారు. అదేవిధంగా శుక్రవారం సత్యసాయి జిల్లా కలెక్టరేట్లో అధికారులతో ఈ పథకాల అమలుపై సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాధన ధ్యేయంగాపాలనసాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలుప్రజాసంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేశాయని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన నిధులను వాడు కోవడంలో కూడా విఫలమైందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమం చేయలేదని దీంతో రాష్ట్రం బాగా వెనుకబడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఇప్పుడిప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. ఏపీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌తో పాటు అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కురుబ రాజేష్,బిజెపి రాష్ట్ర నాయకులు సంధి రెడ్డి శ్రీనివాసులు ఉన్నారు.

# ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణపై పోలీసులకు ఫిర్యాదు

వైసిపి ఇంచార్జీ ఈరలక్కప్ప ఎస్ఇసి సభ్యుడు గోవర్ధన్ రెడ్డిలు





**మడకశిర,ఏప్రిల్ 09,మనంన్యూస్:** ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణపై మడకశిర పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ లో గురువారం పిర్యాదు చేసినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మడకశిర ఇంచార్జీ ఈరలక్కప్ప,ఎస్ ఇసి సభ్యుడు వై సి గోవర్ధన్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలలో వైసిపి శ్రేణులతో కలసి స్థానిక పోలీస్ స్టేషన్ అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యంకుపిర్యాదుచేసారు. వైసిపి ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలో ఏబి ఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. వారుస్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్ చేరుకునిఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ (ఆర్ కె) మహిళలపై చేసిన వ్యాఖ్యలు,తప్పుడు రాతలపై వైసీపీ నాయ కులు, మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు ఈ విషయంపై రాకృష్ణపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన రాతలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలను అవమా నించడాన్నిజర్నలిజం లేదా విశ్లేషణ అని పిలవడం సరికాదని వారు ధ్వజత్తారు. రాధాకృష్ణపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పాత్రిక,మీడియా ముసుగులో బ్రోకర్‌ఇజం చేస్తున్న రాధకృష్ణ పై వారు దుమ్మెత్తి పోశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర పంచాయతీ సెక్రటరీ నాగభూషణ రెడ్డి, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, మండల కన్వీనర్ టి. శ్రీరాములు, మాజీ మండల కన్వీనర్ రామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, జిల్లాఎస్సీ సెల్ కార్యదర్శి టిడి పల్లి రంగనాథ్,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు తిమ్మారెడ్డి, తాలూకా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు నరసింహ, తాలూకా యువజన విభాగ అధ్యక్షుడు శేషాద్రి, తాలూకా బూత్ కన్వీనర్ మల్లికార్జున, మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అన్సర్ కన్, మండల నాయకులుహరేసముద్రంలక్ష్మీనారాయణ, మహిళా విభాగనాయకురాలు అంజలి, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, నాయకులు రఘు, నగేష్, నరసింహులు, రమేష్, వసీం, చాంద్ బాషా, ఆదిరెడ్డిపల్లి మారుతి తదితరులు వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ఫాదర్ విన్సెంట్ పెర్రర్ సేవలు మరచిపోలేనివి

– రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ



**మడకశిర,ఏప్రిల్ 09,మనంన్యూస్:** కరువు కాటకాలకు నిలయమైన ఉమ్మడి అంటాపురము జిల్లా కల్పతరువు,పేదల పెన్నిధి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలు మరచిపోలేనివని రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు.మడకశిర మండలం ,మెళవాయి పంచాయతి,గుడ్డంపల్లి గ్రామంలో సిడిసి సభ్యుడు నాగరాజు, గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర కుంచిటి వక్కలిగా చైర్మన్ లక్ష్మీనారాయణతో పాటు స్థానిక మాజీసర్పంచ్ నారాయణ గౌడ్ లు హాజరయ్యారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ కట్ చేసి ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆర్ డి టి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలను అయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి హను మంత రాయప్ప, డీలర్ నరసేగౌడ్, రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్,భూత్ కమిటి ఇంచార్జ్ ఎల్ శివన్న, మెళ వాయి నాగరాజు, ఆర్ డిటి సంస్థకు చెందిన బ్రాహ్మణి, శివరాజ్, గుడ్డంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మానవతా మూర్తి ఫాదర్ విన్సంట్ ఫెర్రర్..వైసిపి మాజీ ఎమ్మెల్యే విశ్వ

గడేకల్ జగనన్న కాలనీలో ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫెర్రర్ జయంతి వేడుకలు



**అనంతపురం ఏప్రిల్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా అభివృద్ధిలో ముఖ్యంగా నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ యని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే,వైసీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.ఉరవకొండ మండలం గడేకల్ జగనన్న కాలనీలో గురువారం ఫాదర్ విన్సంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు జరిగాయి. ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఫాదర్ విన్సంట్ ఫెర్రర్ వెనకబడిన అనంత జిల్లాకు అపర భగీరథుడన్నారు.జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన మహనీయుడు అని కొనియాడారు.ఫాదర్‌ఫెర్రర్‌వారసత్వాన్ని కొనసాగిస్తూ,ఆయనఆశయాలకు అనుగుణంగా పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న,వైసీపీ సీనియర్ నాయకుడు కరణం భీమిరెడ్డి,స్థానిక వైసీపీ నాయకులు హంపయ్య, ప్రసాద్,మేకల చిన్న తిమ్మన్న, ఉమాశంకర్, ఫాదర్ ఫెర్రర్ అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కోసం మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి ఏప్రిల్ 9 మనంన్యూస్ :** పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్ వద్ద ముస్లిం షాదీ ఖానా ప్రాంగణంలో గురువారం జర్నలిస్టుల కోసం నిర్వహిస్తున్న మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా కొనసాగుతోంది. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సం యుక్తంగా ప్రారంభించారు.ప్రారంభ కార్యక్రమం అనంతరంవారు శిబిరాన్ని సమగ్రంగా పరిశీలించి, అక్కడ ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గఎమ్మెల్యే సింధూర రెడ్డి స్వయంగా బీపీ చెకప్ చేయించుకుని వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జర్నలిస్టులు సమాజానికి కీలకమైన సేవలు అందిస్తున్నారని, వారి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని అన్నారు. అందుకే ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రత్యేకంగా జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిఒక్క జర్నలిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో జనరల్ చెకప్, బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఇతర వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు, నిపుణులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ అవసరమైన సలహాలు అందిస్తున్నారు. అవసరమైన వారికి ఔషధాలను కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఈ శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం అని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఐ అండ్ పీఆర్ డీఐపీఆర్‌వో టి. భరత్ కుమార్ రెడ్డి, డీఎంహెచ్ఓ ఫైరోజా బేగం, డీసీహెచ్ఎస్ మధుసూదన్, ఏఈఐఈ రామాంజులు తదితర అధికారులు, వైద్య సిబ్బంది, జిల్లా సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరై తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేస్తున్నారు. మొత్తం మీద, ఈ కార్యక్రమం జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతూ ఆదర్శవంతమైన కార్యక్రమంగా నిలుస్తోంది



# రేషన్ షాపును తనిఖీ చేసిన ఆర్డిఓ

**గుడిబండ ఏప్రిల్ 9 మనం న్యూస్ :** సత్యసాయి జిల్లా గుడిబండ మండల కేంద్రంలో గురువారం రేషన్ షాపును ఆర్డీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా గుడిబండ షాప్ నంబర్ 2 రేషన్ షాపును తనిఖీ నిర్వహించిన రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ రేషన్ షాపు డీలర్ జనార్ధన్ తో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత స్టాకు నిలువ ఎటువంటి తేడాలు ఉన్న చర్యలు చేపడతామని ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్ కు తెలియజేశారు. పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# మందలపల్లిలో పోలీసు వారి గ్రామసభ

**గుడిబండ ఏప్రిల్ 9 మనంన్యూస్ :** మండల పరిధిలోని మందలపల్లి గ్రామం లో గురువారం మడకశిర సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గుడిబండ ఎస్సై రమేష్‌బాబు వారి సిబ్బంది మందలపల్లి గ్రామ ప్రజలకు గ్రామ సభ నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రోడ్డు భద్రత గురించి మరియు నియమ నిబంధనల గురించి తెలియజేశారు. పోక్సో కేసుల గురించి వాటి పరివాసముల గురించి వివరించారు. గుడిబండ ఎస్సై మాట్లాడుతూ ఎండకాలం వస్తునందున పొలాల దగ్గర తమ తమ వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలి అని గ్రామంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వేలాది కుటుంబాలకు ఫాదర్ ఫెర్రర్ సేవలు

అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ఏప్రిల్ 9 మనంన్యూస్ :** అనంతపురం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గురువారం పూలమాల సమర్పించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతపురం జిల్లాలో పేదలు, వికలాంగులు, మహిళలు మరియు గ్రామీణ ప్రజల అభివృద్ధి కోసం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కొనియాడారు. ఆయన ప్రారంభించిన సేవా కార్యక్రమాలు ఈరోజు కూడా వేలాది కుటుంబాలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ మంజూరు చేయడం వల్ల ఆయన ఆలోచనలు, సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగేందుకు అవకాశం కలగడం ఆనందకరం అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవలను ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరొకసారి స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# అనంతపురం డీఈవోకు గుండెపోటు : ఐసీయూలో చికిత్స



**అనంతపురం ఏప్రిల్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు బుధవారం అర్ధరాత్రి గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షల్లో గుండె నాళం బ్లాక్ అయినట్లు గుర్తించినవైద్యులుప్రస్తుతంఐసీయూలోఅతడికి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. త్వరలోనే ఆయనకు స్టెంట్ వేయనున్నట్లు వైద్య బృందం తెలిపింది. ప్రస్తుతం ప్రసాద్ బాబు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

# బత్తలపల్లిలో ఫెర్రర్ జయంతి వేడుకలు



**బత్తలపల్లి, ఏప్రిల్ 9 మనంన్యూస్:** ఆర్డీటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు బత్తలపల్లిలో జరిగాయి. గురువారం ఆయన 106 జయంతి పురస్కరించుకొని ఘాటు వద్ద సంస్థ ఉద్యోగులు,కుటుంబ సభ్యులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుంచి సందర్శకులతో ఘాటు ఆవరణం కిక్కిరిసింది. సాయంకాలం ఫెర్రర్ భార్య అన్నే ఫెర్రర్ అల్లుడు సంజయ్, కుమార్తె ఇతర కుటుంబ సభ్యులందరూ పాల్గొని ఘాటు పై నివాళులుఅర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, ప్రార్ధన కార్యక్రమాలను చేపట్టారు. చిన్నారులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, మేనేజర్ హనుమంతురెడ్డి, సోషల్ వర్కర్ లక్ష్మానాయక్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.





# బడుగు ఆశా జ్యోతి ఫాదర్ ఫెర్రర్

### పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, ఉప్పరపల్లి పంచాయతీ అధికారి వర్ల శంకర్



**అనంతపురం ఏప్రిల్ 9 మనంన్యూస్ :** రాయలసీమ జిల్లా లకు పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, ఉప్పరపల్లి పంచాయతీ అధికారి వర్ల శంకర్ పేర్కొన్నారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా గురువారంఆ మహనీయుని సేవాస్ఫూర్తికి జోహార్లుఅర్పిస్తున్నట్లువర్లశంకర్ తెలిపారు. తెలుగునేలపై అడుగుపెట్టి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటి ప్రారంభించి, తెలుగు రాష్ట్రాల్లో ఆసుపత్రులు, విద్యాలయాలు, క్రికెట్ స్టేడియంలు, స్వయం సహాయకసంఘాలు,క్రీడామైదానాలు, నిరుపేదలకు పక్కా గృహాల నిర్మాణంతో ప్రగతి ప్రదాతగానిలిచారు.నిస్వార్థసేవతో ప్రజల గుండెల్లో చిరకాలం జీవించి ఉండేఫాదర్విన్సెంట్ఫెర్రర్నిస్మరిస్తూనివాళులుఅర్పిస్తున్నట్లుఆయన తెలిపారు.

## జూదరులు అరెస్ట్ : 11వేలు నగదు స్వాధీనం



**గుడిబండ ఏప్రిల్ 9 మనంన్యూస్ :** గుడిబండ మండల పరిధిలోని దాసరపల్లి మరియు దేవరశెట్టి గ్రామాల్లో జూదమాడుతున్న7మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 11 వేల రూపాయల నగదును గుడిబండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో జూదరులను చాకచక్యంగా పట్టుకున్నారు. వారిపై చట్టబద్ధంగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండల వ్యాప్తంగా మట్కా కర్ణాటక మద్యం పేకాట జూదాలపై ఉక్కు పాదం మోపుతామని ఎస్ఐ హెచ్చరించారు.



# అనంతలో ఫాదర్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలు

**అనంతపురం ఏప్రిల్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** ఫాదర్ విన్సంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలు నగరంలో గురువారం ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సంట్ ఫెర్రర్ విగ్రహానికి మాలమహానాడు నాయకులు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చియ్యేడు రాము, నగర కార్యదర్శి ఎస్. జయరామ్ లు మాట్లాడుతూ 60 ఏళ్ళ క్రితం ఫాదర్ విన్సంట్ ఫెర్రర్ స్పెయిన్ దేశం నుండి అనంతపురం రావడం జరిగిందన్నారు. అప్పటి నుండి జిల్లాలో విద్య, వైద్యం, క్రీడలు, వ్యవసాయం, గృహనిర్మాణం, అన్ని రం గాలలో ప్రభుత్వానికి దీటుగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగి ందన్నారు. అదేవిధంగా అనంతపురం, సత్య సాయి, కర్నూల్ జిల్లాల్లో పేద ప్రజలకు సేవలందించడం జరిగిందన్నారు. ఆయన కుమారుడు మాంచో ఫెర్రర్ తండ్రి బాటలో నడుస్తున్నారన్నారు. ఫెర్రర్ కుటుంబీకులు అందిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన ప్రభుత్వాలు వారిని ప్రశంసించడం జరిగిందన్నారు. ప్రజలు ఆర్డీటీ సేవలను వినియోగించు కోవాలన్నారు. సంస్థకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.



# హరిత శక్తి కేంద్రాలుగా మారనున్న ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాలు..

### పునరుత్పత్తి శక్తి కేంద్రాలుగా అభివృద్ధికి ప్రణాళికలు



**అనంతపురం ఏప్రిల్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ ప్రాంతాలు రాబోవు కాలంలో హరిత శక్తి కేంద్రా లుగా మారనున్నాయి. అంతేకాక పునరుత్పత్తి శక్తి కేంద్రాలుగా రూపు దిద్దుకోబోతున్నాయి. ఇందుకు తగిన ప్రణాళికలు కూడా తయారు కానున్నాయి. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఎత్తయిన భూభాగాలు గాలి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాలు సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి అనుకూల ప్రాంతాలు.ఈ సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహద పడనున్నాయి. ఉరవకొండ, రాయదుర్గం మధ్య కొండ ప్రాంతాలు ఉండడంతో అవి సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు అనుకూలంగా ఉన్నాయి.ఈ సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టు అమలులోకి వస్తే గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా రోడ్ల అభివృద్ధి, నీటి పంపిణీ వ్యవస్థలు, వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ సరఫరా, వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడే అవకాశం ఉంది. అదనంగా ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కూడా పెరగను న్నాయి. భవిష్యత్తులో ప్రతి ఇల్లు ప్రతి కార్యాలయం సౌరశక్తి ఉత్పత్తి కేంద్రంగా మారాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రూఫ్ టాప్ సోదా వ్యవస్థలను ప్రోత్స హిస్తోంది. ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాల్లో సోలార్ పార్కులు పవన టర్బైన్లు, గ్రిడ్ కనెక్టివిటీ, సబ్ స్టేషన్ల ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతాలు రాష్ట్రంలోని ప్రధాన హరిత శక్తి కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో కొంతమేర సౌర, పవన విద్యుత్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరిన్ని పారిశ్రామిక సంస్థలు ఇటువైపుగా అడుగులు వేస్తుండడంతో ఉరవకొండ రాయదుర్గం ప్రాం తాలుమరింత అభివృద్ధి చెందగలవని పరిశీలకులు భావిస్తున్నారు. ఉరవకొండ విషయానికొస్తే ఈ ప్రాంతం రవాణా పరంగా కీలక కేంద్రంగా ఉంది ఉరవకొండ నుంచి బళ్లారి అనంతపురం, కళ్యాణ్ దుర్గం, గుంతకల్లు, కనేకల్, రాయదుర్గం వంటి ప్రాంతాలకు సులభంగా రాకపోకలు కొనసాగుతు న్నాయి. ఈ విధంగా రవాణా సౌకర్యం ఉండడం వల్ల పారిశ్రామిక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఈ ప్రాంతం అనువైన కేంద్రంగా మారుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలను తీర్చేందుకురాష్ట్ర ప్రభుత్వం సవరశక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. గ్రామాల్లో సౌర వీధి దీపాలు పంపు సెట్లు, ఇళ్లపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు కూడా అమలు జరుగుతున్నాయి. దీంతో విద్యుత్ ఉత్పత్తి వినియోగం రెండు స్థానికంగా పెరగడంతో పాటు గ్రామీణ అభివృద్ధికి దోహదం కాగలదు. రాష్ట్రంలో పునరుత్పత్తి శక్తి ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా గాలి వేగం ఎక్కువగా ఉండే ఎత్తైన ప్రాంతాల్లో పవన టర్బైన్లను ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత నిస్తున్నారు. కనుక ఉరవకొండ, రాయదుర్గంప్రాంతాల్లోసౌరపవనశక్తితో భవి ష్యత్తులో హరిత శక్తి కేంద్రాలుగా రూపుదిద్దుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా పవన సౌర విద్యుత్ ఉత్పత్తికి అనుకూలమైన భౌగోళిక పరిస్థితులుఉండడంతోఈప్రాంతాలను పునరుత్పత్తి శక్తి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

# జనగణన పై ప్రజలు అపోహలు వీడాలి

### డి.ఆర్.ఓ,జిల్లా సెన్సస్ అధికారి మలోల..



**అనంతపురం, ఏప్రిల్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** దేశంలో మొట్ట మొదటిసారి పూర్తిగా డిజిటల్ విధానంలో జనగణన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ పై ప్రజలు ఎలాంటి అను మానాలు,అపోహాలను పెట్టుకోవద్దని జిల్లా రెవిన్యూ అధికారి,సెన్సెస్ అధికారి ఎ.మాలోల స్పష్టం చేశారు.గురువారం మధ్యాహ్నం అనం తపురం ఆర్ట్స్ కళా శాలలోని కంప్యూటర్ సైన్స్, జేఎన్టీయూ కాన్ఫరెన్స్ హాల్ లో క్షేత్ర స్థాయిలో జనగణన నమోదు ప్రక్రియపై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు కల్పిస్తున్న అవగాహన శిక్షణ తరగతులనుఆయనపరిశీలించారు. ఈ సందర్భం గా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 16 నుండి ప్రజలుతమ వ్యక్తిగత కుటుంబ వివరాలను ఎవరికి వారే పోర్టల్ ద్వారా స్వీయ గణన నేరుగా నమోదు చేసుకునేఅవకాశం ఉందన్నారు. అలాగే జనగణన వివరాలు సేకరించేందుకు మే 1నుంచి 30 వరకు సెన్సెస్ వివరాలు నమోదు అధికారులు ఇతర ఉద్యోగ,సిబ్బంది ఇంటింటికి రానున్నారని తెలి పారు.జనగణన వివరాల గోప్యతకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించబడినందున ప్రజలు ఎవ్వరు కూడా వివరాల నమోదులో ఎలాంటి అనుమానాలు, అపోహాలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. తొలి విడతలో ఆయా ఇండ్ల కుటుంబాల వివరాలు నమోదు చేయడం జరుగు తుందన్నారు. మరి ముఖ్యంగా ప్రజలు కేవలం వివరాలు మాత్రమే అందించాలని ఆధార్,పాన్ కార్డు తదితర ఆధారాలు సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబ వివరాలను పరిశీ లించిన అనంతరం ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు.ఆ తర్వాత నమోదు అవుతాయన్నారు. అలాగే కుల గణన నమోదు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో 2వ విడతగా ఉంటుం దన్నారు.తొలి దశలో భాగంగా ఇండ్ల జాబితా ఇండ్ల గణన నమోదు ఉంటుందన్నారు.శిక్షణ పొందిన గణకులు ఇండ్ల జాబితా, ఇండ్ల గణన ప్రక్రియలో ప్రతి ఇంటిని సర్వే చేయాలన్నారు. ఖచ్చితమైన సమాచారం సేకరించి నిర్దేశించిన లక్ష్యాలనుపారదర్శకంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.వివరాలసేకరణలోభాగంగా ప్రజ లతో గౌరవంగా ప్రవర్తించాలన్నారు. జనగణనపై వారిలో ఉన్న అనుమానాలు,అభద్రతా భావాన్ని తొలగించుటకు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయి లో జరిగే జనగణన ప్రక్రియలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లదేప్రధాన భూమికగా ఉంటుందన్నారు. అందువల్ల ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇంటింటికీ వెళ్లినప్పుడు ఆయా డేటాల సేకరణను జాగ్రత్తగాసేకరించినమోదుచేయాలన్నారు. కార్యక్ర మంలో అనంతపురం తాసిల్దార్ మోహన్ కుమార్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ యువతేజ పాల్గొన్నారు.



# అనంతలో రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ప్రారంభం

**అనంతపురం, ఏప్రిల్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలోని పాతవూరు సీడీ హాస్పిటల్ ఆవరణలో గురువారం రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను జిల్లా రెవెన్యూ అధికారి మలోల ప్రారంభించారు. కార్యక్రమములో ముఖ్య అతిధులుగా రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై. డి.రామారావు, వైస్ చైర్మన్ పి.రామచంద్ర రాజు, జిల్లా చైర్మన్ కాపు భారతి, వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, రెడ్ క్రాస్ తలసేమియా కేంద్రానికి ఆర్థిక, వస్తు సహాయం చేసిన దాతలు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన తలసేమియా బాధిత చిన్నారులు, వారి తల్లితండ్రులు, రక్తదాన శిబిర నిర్వాహకులు, వివిధ కళాశాలల ప్రోగ్రామ్ ఆఫీసర్లు, విద్యార్థిని విద్యార్థులు, సమాజ సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర చైర్మన్ వై. డి.రామారావు మాట్లాడుతూ తలసేమియా పిల్లలకు సేవ చేయటం అన్ని సేవా కార్యక్రమాలు కన్నా అతిపెద్ద మానసిక ప్రశాంతతను కలిగించే సేవా కార్యక్రమమని అన్నారు. కాకినాడలోని రెడ్ క్రాస్ తలసేమియా కేంద్రంలో రక్త మార్పిడి చేసుకుంటున్న పిల్లలలో కొందరు ఉన్నత విద్యాభ్యాసంలో ఉన్నారన్నారు.సేవ చేయాలనుకునే వారు రెడ్ క్రాస్ సేవ కార్యక్రమములో పాల్గొనాలని కోరారు. జిల్లాలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని, రాష్ట్ర శాఖ తరపున పూర్తి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ రామచంద్ర రాజు మాట్లాడుతూ రాష్ట్ర శాఖ తరపున త్వరలోనే ఇంపోర్టెడ్ లింబ్స్ ప్రాజెక్ట్ ప్రారంభిస్తామన్నారు. తలసేమియా కేంద్రం చాలా బాధ్యతతో కూడుకున్న కార్యక్రమని అన్నారు. జిల్లాలో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు శ్రీనివాసులు, రఘువంశిలు ఈ కేంద్రంలో సేవా చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావటం శుభ పరిణామని అన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి మలోల మాట్లాడుతూ రెడ్ క్రాస్ చేసే సేవా కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.జన్యు సంబంధిత తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు రెడ్ క్రాస్ సంస్థ పూర్తి ఉచితంగా రక్త మార్పిడి, మందులు, ఇతర సహాయ కార్యక్రమములు అన్ని ఉచితంగా అందించటానికి ప్రణాళిక రచించడం సంతోష కరమన్నారు. రెడ్ క్రాస్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో తలసేమియా చిన్నారులు మాట్లాడుతూ తరచూ రక్త మార్పిడికి ప్రయాణాలు చేయాల్సి వస్తోందన్నారు.చాలా సార్లు రక్త దాతలు ఏర్పాటు చేసుకోవటం ఇబ్బందిగా ఉంటుందని రెడ్ క్రాస్ లో అన్ని సదుపాయాలతో ఆహ్లాదకర వాతా వరణంలో తలసేమియా కేంద్రం ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు.

## దేవాలయం లాంటి ఆసుపత్రులను నిర్మించి

# ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచిన విన్సెంట్ ఫెర్రం

### - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



**కళ్యాణ్ దుర్గం టౌన్ ఏప్రిల్ 9 మనం న్యూస్:** ఆర్డీటీకి ఎన్ డీ ఏ కూటమి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేసింది ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు ఆర్డీటీ ఆసుపత్రిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే టీడీపీ నాయకులు అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారికి సామాజిక భద్రత కల్పన, మెరుగైన వైద్యం, విద్యా, గృహాలు, పంట కుంటల ఏర్పాటు ద్వారా భూగర్భ జలాలు పెంచి పంటల దిగుబడి పెంచేందుకు విశేషంగా కృషి చేసిన ఆర్డీటీ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ని అలాంటి సంస్థకు 2021లో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ ఆగిపోవడంతో కొంత ఇబ్బందులు పడ్డారని కూటమి నాయకుల సహకారంతో నేడు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యూవల్ అయిందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు ఆర్డీటీ వ్యవస్థాపకులు డాక్టర్ ఫాథెర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి సందర్భంగా ఆర్డీటీ ఆసుపత్రి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళిని టీడీపీ నాయకులు, కూటమి నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అర్పించారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు..ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థకు ఖీజ=ూా రెన్యూవల్ చేయించాలని ఎన్నికల ముందు మాంచో ఫెర్రర్ చంద్రబాబు నాయుడు ని, యువ నాయకుడు లోకేష్ ని కలసి విన్నవించారని అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఇటు ముఖ్యమంత్రి ని, మంత్రి నారా లోకేష్ ని పలుమార్లు కలసి అక్కడి నుంచి కేంద్ర మంత్రుల సహకారంతో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కి ఇక్కడ ఆర్డీటీ అందిస్తున్న సేవలు తెలియజేప్పి నేడు ఖీజ=ూా రెన్యూవల్ అయ్యేలా చూసామని, ఇక్కడ ఆర్డీటీ సంస్థ దేవాలయాలు లాంటి ఆసుపత్రులను నిర్మించి కొన్ని లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ దాన్ని స్థాపించిన విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలను కొనసాగించి మరిన్ని సేవలు ప్రజలకు అందేలా చూస్తామని తెలిపారు..కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోరంట్ల అఖిల భారతీయ యాదవ మహాసభ యువజన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**గోరంట్ల ఏప్రిల్ 9 మనం న్యూస్ :** గోరంట్ల మండలంలో అఖిల భారతీయ యాదవ మహాసభ ఆధ్వర్యంలో యువజన సంఘం మండల కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు జి. లక్ష్మీనరసప్ప యాదవ్ మరియు రాష్ట్ర కార్యదర్శి దేవ నరసింహప్ప యాదవ్ నాయకత్వంలో నిర్వహించారు.మండలంలోని యాదవ యువత పెద్ద ఎత్తున పాల్గొని, సంఘ అభివృద్ధి కోసం ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి సంయుక్తంగా మాట్లాడుతూ నాయకులు, యాదవ యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువత ఐక్యతతో పనిచేస్తే సంఘం మరింత బలపడుతుందని, సామాజిక, ఆర్థిక రంగాల్లో ముందుకు సాగవచ్చని పేర్కొన్నారు. అలాగే గ్రామ స్థాయిలో యువతను చైతన్యపరచడం, విద్య, ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ ఎన్నికల్లో గోరంట్ల మండల అఖిల భారత యాదవ యువజన అధ్యక్షునిగా గొల్లపల్లి గ్రామానికి చెందిన జి. అనిల్ కుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా ఖాజాపురం గ్రామానికి చెందిన జి. గణేష్ బాబు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా సింగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జి. శ్రీకాంత్ యాదవ్, దేవుళచెరువు గ్రామానికి చెందిన ఎం. రమేష్ యాదవ్, కొత్తపల్లి గ్రామానికి చెందిన జి. బాలాజీ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక సోషల్ మీడియా ఇంచార్జిగా మలసముద్రం గ్రామానికి చెందిన జి. రామాంజినేయులు నియమితులయ్యారు. ఆర్గనైజేషన్ సెక్రటరీగా గంగంపల్లి గ్రామానికి చెందిన జి. శ్రీనివాస్ యాదవ్, ప్రచార కార్యదర్శిగా ఖాజాపురం గ్రామానికి చెందిన జి. రాఘవ యాదవ్ బాధ్యతలు చేపట్టారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యాదవ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మండలంలో యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే విద్య, ఉపాధి అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని యాదవ పెద్దలు, యువజన సభ్యులు, గ్రామ ప్రతినిధులు భారీగా పాల్గొని కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# మరో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం మంజూరు

### -త్వరలో ప్రారంభానికి చర్యలు

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 09:** హిందూపురంకు మరో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం మంజూరయింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రాంతాల్లో నూతన న్యాయస్థానాల ఏర్పాటుకు చర్యలు తీసుకోగా అందులో హిందూపురంకు రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం మంజూరయింది. ఇప్పటికే జూనియర్ సివిల్ న్యాయస్థానంతో పాటు అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం ఉండగా తాజాగా రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయస్థానం మంజూరు అయింది. త్వరలోనే ఈ న్యాయస్థానాన్ని ప్రారంభించేందుకు ఉన్నతాధికారులు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లె శైలజతో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, నాగరాజు రెడ్డి, నాగరాజు, సిద్దు, రాజశేఖర్, జయరాం, గోపాల్ తదితరులు చర్చించారు. ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ భవన సముదాయంలోని మూడవ అంతస్తులో నూతనంగా మంజూరైన న్యాయస్థానాన్ని నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నారు. ఇందుకు అవసరమైన పోడియం, బెంచ్ తదితర ఏర్పాట్లను బార్ అసోసియేషన్ చూడాల్సి ఉంటుందని న్యాయమూర్తి సూచించారు. కాగా అంతకుముందు స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్ నేతృత్వంలో మడకశిరకు చెందిన సీనియర్ న్యాయవాది, స్వాతంత్ర సమరయోధులు మెళవాయి గోవింద రెడ్డి మృతి పట్ల న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు. 101 సంవత్సరాలు జీవించిన గోవింద రెడ్డి న్యాయవాదిగా ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

## ఇండ్ల గణకులకు శిక్షణ

**నార్పల ఏప్రిల్ 9 మనంన్యూస్ :** స్థానిక వెలుగు కార్యాలయంలో ఇండ్ల గణకులకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ.. లోటుపాట్లకు చోటు ఇవ్వకుండా ఇండ్ల గణాంకాలు సేకరించాలని, సందేహాల నివృత్తికి ఉన్నతాధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమేటర్లు, సూపర్వైజర్లకు గణాంక సేకరణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మమతా దేవి, ఫీల్డ్ ట్రైనర్లు మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నిజాం, దినేష్, కుమారి హరి చందన, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీవిష్ణు తదితడు పాల్గొన్నారు.







# అంగన్వాడీ కేంద్రంలో పోస్టల్ పక్వాడ కార్యక్రమం

**నార్పల ఏప్రిల్ 9 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట కాలనీ అంగన్వాడీ కేంద్రం 2లో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ నారాయణమ్మ, మహిళా పోలీస్ సాంద్ ఉస్మాని హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులకు గర్భవతులకు పలు సూచనలు సలహాలు అందించారు. చిన్నారులకు జంక్ ఫుడ్ పెట్టరాదని, సెల్ఫోన్ ఇవ్వకూడదని, పిల్లల ఎదుగుదలకు పోషకాహారం పెట్టాలని తెలిపారు. కార్యక్రమానికి గర్భవతులు, చిన్నారుల తల్లులు, అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.
**నడిమిదొడ్డిలో పోషణ్ పక్వాడ :** మండలం పరిధిలోని నడిమిదొడ్డి అంగన్వాడీ కేంద్రం 1 లో కోసం పక్వాడ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భవతులు, చిన్నారుల తల్లులు హాజరయ్యారు. చిన్నారుల కు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని, పిల్లలకు పోషకాహారం అందుకోవాలని చిన్నారుల తల్లులకు తెలిపారు. జంక్ ఫుడ్ ఇవ్వడం వల్ల చిన్నారులకు జీర్ణాశయ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, అంగన్వాడి కేంద్రం సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కళావతి, శ్రీదేవి, హెల్పర్లు చిన్నక్క, శైలజ పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు అమ్మితే కట్టిన చర్యలు తప్పవు : ఆర్డీఓ



**గాండ్లపెంట, ఏప్రిల్ 9 (మనంన్యూస్):** మండల కేంద్రంలోని హిందుస్థాన్ పెట్రోలియం గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని గురువారం సాయంత్రం కదిరి ఆర్డీవో వివిఎస్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కంప్యూటర్లో నమోదు చేసిన కస్టమర్ల వివరాలను పరిశీలించారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్లను పరిశీలిస్తూ వీటిని సకాలంలో పంపిణీ చేయాల్సిందిగా ఇక్కడి కార్యాలయం సిబ్బందికి సూచించారు. అదేవిధంగా అంతర్జాలంలో నమోదు చేసిన వివరాలకు, కార్యాలయంలో ఉన్నటువంటి సిలిండర్లను పరిశీలించారు. దీంతో కొన్ని వ్యత్యాసాలు తనిఖీలో వెల్లడి అయినట్లు ఆర్డీవో తెలియజేశారు. అంతేకాకుండా కృత్రిమ కొరత సృష్టించి గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ హెచ్చరించారు. ఆర్డిఓ వెంట జూనియర్ సహాయకులు కిరణ్ కుమార్, వీఆర్వో అమీనుల్లా తదితరులు ఉన్నారు.

# సింగనమలలో ఘనంగా నిర్వహించిన ఫాదర్ ఫెర్రర్ జయంతి



**శింగనమల ఏప్రిల్ 9 మనం న్యూస్ :** శింగనమలలో డాక్టర్ విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ 106వ జయంతి సందర్భంగా మంచో ఫెర్రర్ మండలసమఖ్య ఆధ్వర్యం లో దివ్యాంగులకు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణ స్వామి, ముత్యాలు, ఆదినారాయణ, నారాయణ, మసూద్ వలి, మల్లయ్య, శిరీష, హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమఖ్య సభ్యులు గ్రామ సంఘ సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

# పేదల ఆపద్బాంధవుడు విన్సెంట్ ఫెర్రర్

**నార్పల ఏప్రిల్ 9 మనం న్యూస్ :** మండలం పరిధిలోని దుర్గం ఆర్ డి టి పాఠశాల ఆవరణంలో ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ 106 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సి డి సి మెంబర్లు, మహిళా సంఘం సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని, మహిళా సాధికారత, విద్య వైద్యం, క్రీడలు పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పేద ప్రజల హృదయాల్లో ఆపద్బాంధవునిగా విన్సెంట్ ఫెర్రర్ నిలిచారని కొనియాడారు. మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

## - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



**కళ్యాణదుర్గం టౌన్ ఏప్రిల్ 9 మనంన్యూస్ :** పెద్ద ఎత్తున రక్తదానం చేద్దాం..ఎంతో మందికి ప్రాణదాతలుగా నిలుద్దాం, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలి రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం ఈ నెల 20న ఘనంగా నిర్వహించి పెద్ద ఎత్తున రక్తదాన శిభిరం నిర్వహిద్దామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. గురువారం ప్రజావేదిక నందు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా కళ్యాణదుర్గంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు అందుకు ప్రతి మండలం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు వచ్చి రక్తదాన శిబిరం నిర్వహించి ఎంతో మందికి ప్రాణదాతలుగా నిలవాలని అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుని జయప్రదశీ చేయాలని తెలిపారు.

# ఘనంగా ఫాదర్ ఫెర్రర్ జయంతి



**నల్లచెరువు ఏప్రిల్ 09 మనం న్యూస్:** మండలంలోని రత్నాలపల్లి,ఉప్పార్లపల్లి అంబేద్కర్ కాలనీలో ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఆర్డిటి మహిళా కౌన్సిలర్ పుష్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు భారీగా పాల్గొన్నారు.ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.పేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గ్రామ ప్రజలు స్మరించుకున్నారు.స్పెయిన్ దేశం నుండి వచ్చి మారుమూల ప్రాంతాల్లోని నిరుపేదలను గుర్తించి విద్య, వైద్యం, గృహనిర్మాణం వంటి పలు రంగాల్లో విశేష సేవలు అందించడం ఆయన మహత్తర కృషిగా కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామస్థులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జె. నాగరాజు,రామాంజనేయులు,ఆంజనేయులు, రమణప్ప, వెంకట రమణ (గొజ్జు), లక్ష్మన్న, గంగాద్రి, మహేంద్ర, రామన్న, వేమనారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ తరపున ఆర్డిటికి సహాయ వితరణ



**గాండ్లపెంట ఏప్రిల్ 9 (మనం న్యూస్ ):** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో స్పందించు సహాయం అందించు కార్యక్రమానికి నగదును ఆర్డిటి సూపర్వైజర్ అనితకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని అందులో భాగస్వాములు కావడానికి స్పందించు సహాయం అందించు కార్యక్రమం ద్వారా కొంతమేరకు నగదును పోగుచేసి సంస్థ ప్రతినిధులకు అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంతాజ్ అలీ,తాహెర్ వలి మురాద్షా వలి,శ్రీన, రాజశేఖర్, వివేకానందరెడ్డి, శేషు,తదితరులు పాల్గొన్నారు.




# విద్యాసంస్థల పరిసరాల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులపై ప్రత్యేక తనిఖీలు

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 09:** రాష్ట్ర ఈగల్ ఐజి ఆర్ కె. రవికృష్ణ ఆదేశాలతో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం హిందూపురం పట్టణంలోని చిన్న మార్కెట్, సత్యనారాయణపేట, బోయపేట ప్రాంతాల్లో విద్యాసంస్థల సమీపంలో ఉన్న పెట్టి షాపులు, టీ స్టాళ్లు, పాన్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో హిందూ పురం టౌన్ ఎస్ఐ లింగన్న , జిల్లా ఈగిల్ టీం ఆర్ ఎస్ ఐ .శ్రీహరి, డాక్టర్ మిజ్బా (యు పి హెచ్ సి బోయపేట), సమంతకమణి (జిల్లా టొబాకో నిషేధ అధికారి), రాణెమ్మ (సైకాలజిస్ట్, హిందూపురం) మరియు సిబ్బంది పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా విద్యాసంస్థల పరిసరాల్లో విక్రయానికి ఉంచిన నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఖైనీ, సిగరెట్లు మరియు ఇతర హానికర ఉత్పత్తులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణ దారులకు చట్టపరమైన జరిమానాలు విధించారు.అదే విధంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, దుకాణదారులు, స్థానిక ప్రజలకు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన పరిణామాలు, యువతపై వాటి ప్రతికూల ప్రభావం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ విద్యాసంస్థల సమీపంలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం పూర్తిగా నేరమని, ఇటువంటి చర్యలపై నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని హెచ్చరించారు. హిందూపురం పట్టణంలో విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.



# గ్యాస్, రేషన్ పంపిణీలో పారదర్శకత ఉండాలి

## - జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**పుట్టపర్తి ఏప్రిల్ 9 మనం న్యూస్ :** కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు పౌరసరఫరాల శాఖపై జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.గ్యాస్ ఏజెన్సీలు గృహ వినియోగదారులకు విధిగా డోర్ డెలివరీ చేయాలి. బుక్ చేసుకున్న వారికి ప్రాధాన్యత క్రమంలో సిలిండర్లు పంపిణీ చేయాలి. డెలివరీ బాయ్స్ అదనపు ఛార్జీలు వసూలు చేసినా, ప్రవర్తన సరిగ్గా లేకపోయినా ఏజెన్సీలపై కఠిన చర్యలు తప్పవు.నిత్యావసర సరుకుల చట్టం-1955 ప్రకారం గ్యాస్, రేషన్ సరఫరాలో అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం. వలస కార్మికుల గ్యాస్ ఏజెన్సీల ద్వారా 5 కేజీల సిలిండర్లను అందుబాటులో ఉంచాలి. రేషన్ బియ్యం నాణ్యతపై వినియోగదారుల్లో సంతృప్తి స్థాయిని పెంచాలి. కొత్త బియ్యం



వండుకునే విధానంపై ప్రతి రేషన్ షాపు వద్ద బ్యానర్లు, పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించాలి.అంతేకాక కమర్షియల్ సిలిండర్ లు ను మొదటగా ప్రభుత్వ స్కూల్ ,హాస్పిటల్లకు , తర్వాత వాణిజ్య సముదాయము సంభందించిన పరిశ్రమలకు ,హోటల్ కు అందించాలని తెలియచేసారు.గ్యాస్ డెలివరీ ,రేషన్ పంపిణి , ఈ కేవైసీ యూనిట్లు, ఎల్ వి ఆర్ ఎస్ సంత్రుప్త స్థాయి వినియోగదారులలో రేషన్, గ్యాస్ పంపిణి ,6ఏ కేసులు నమోదు ,అక్రమ రవాణా మరియు పంపిణి, పెట్రోలుబంకులు ,గ్యాస్ ఏజెన్సీలు తనిఖి లు గురించి పౌరసరఫరాలు శాఖ తరుపున మరియు తూనికలు కొలతలు వారు తరుపున ఎనఫోర్స్మెంట్ ను పెంచాలి.పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను నిరంతరం తనిఖీ చేయాలి. బ్లాక్ మార్కెటింగ్‌కు బియ్యం తరలకుండా నిఘా ఉంచి, అక్రమ రవాణా చేసేవారిపై '6 ఏ' కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.పౌరసరఫరాలు, తూనికలు - కొలతల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పటిష్టం చేయాలని జేసీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర సాధనే ధ్యేయంగా అడుగులు వేద్దాం

**కొత్తచెరువు ఏప్రిల్ 9 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వ కృషి వల్లనే ఏపీకి అమరావతి రాజధాని సాధ్యమైంది. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయంగా మనం కలసికట్టుగా ముందడుగు వేద్దామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తచెరువు మండలం లోచర్ల పంచాయతీలోని మామిళ్ళకుంట క్రాస్ లో స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో గురువారం సుమారు 50 కుటుంబాలు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో కులమత ప్రాంతాలకతీతంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏపీకి రాజధాని లేకుండా చేశారన్నారు. రాజధాని పేరుతో మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని నిర్మాణం కోసం 15వేల కోట్లు పోలవరం నిర్మాణం కోసం 12 వేల కోట్లు ఖర్చు చేస్తోంది తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు . ప్రతి కుటుంబానికి లక్ష నుంచి 1,50,000 వరకు కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరుతొందని గుర్తు చేశారు.ఇప్పటికే మండలానికి నాలుగు కోట్లకు పైగా సిసి రోడ్ల నిర్మాణం గోకులం షెడ్లు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మరో 35 కోట్లతో గ్రామాలకు తారు రోడ్లు త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యతగా 193 చెరువులు, 2 రిజర్వాయర్లు నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక పరిశ్రమ రాలేదని కనీసం రోడ్లు కూడా వేయలేదని గ్రామాల్లో ఒక వీధిలైట్లు కూడా వేయలేకపోయారని కనీసం రహదారులపై పడిన గుంతలను కూడా పూడ్చలేకపోయారని విమర్శించారు. ఇంత మంచి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చెరువుతో విశాఖలో గూగుల్ డేటా కేంద్రం, అస్ల విటల్ స్టీల్ ఫ్యాక్టరీ సత్యసాయి జిల్లాలో కియా కార్ల పరిశ్రమ వంటి అంతర్జాతీయ పరిశ్రమలు రావడం వల్ల రాష్ట్రానికి మరింత ఖ్యాతి జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్రవైపు అడుగులు వేస్తోందని గుర్తు చేశారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని భావించి లోచర్ల పంచాయతీలోని మామిళ్ళకుంట క్లాసులో సుమారు 50 కుటుంబాలకు పైగా తెలుగుదేశం పార్టీలోకి చేరాయని పేర్కొన్నారు. పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు నుంచి ఆదుకుంటామని తెలిపారు. పార్టీలకు చేరిన వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మామిళ్ల కుంట క్రాస్ స్మశాన వాటిక కావాలని అదేవిధంగా హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలని ఆంజనేయస్వామి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. తప్పకుండా వీటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండలం టిడిపి కన్వీనర్లు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు కన్వీనర్ రామకృష్ణ పుట్టపర్తి కన్వీనర్ విజయ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, శ్రీరామ్ రెడ్డి సామకూటి ఆదినారాయణ, ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ ,శేఖరప్ప , పివి రమేష్ నాయుడు ,మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్ బొమ్మయ్య నారాయణస్వామి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.